## హైందవ సాంప్రదాయాలను కాపాడాలి: డా. పి. మోహన్రావు



**దశ ఓయూ:** ప్రకృతితో మమేకమైన హైందవ సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందనీ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ మెంబర్. రిటైర్డు ప్రొఫెసర్ డా. పి. మోహన్రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం తార్నాక హనుమాననగర్ లో 'హిందూ సమ్మేళనం' ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా మోహన్రావు, విశిష్ట అతిథిగా రాష్ట్రీయ సాధు పరివార అధ్యక్షుడు శ్రీనివాసనంద స్వామీజీ మహారాజ్, ముఖ్య వక్తగా సికింద్రాబాద్ విభాగ్ సహ కార్యవాహ రాయంకుల బ్రహ్మయ్య చౌదరి, మహిళా వక్త జ్ఞాననిధి సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు యమున తదితరులు హాజరై ప్రసంగించారు. సనాతన ధర్మ తేజస్సును ప్రతిబింబించేందుకు ఈ హిందూ సమ్మేళనాలు దోహదపడుతాయన్నారు. దేశం కోసం, ధర్మం కోసం, సంస్కారం కోసం హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ ఐఖ్యతకు పాటుపడాలనీ అన్నారు. మన దేశాన్ని విశ్వగురువుగా నిలపాలనే సంకల్పం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక నాగార్జున కాలనీ, కిమిటీ కాలనీ, గోఖుల్నగర్, హనుమాన్నగర్, స్నేహపురి, భవాని నగర్, వీఎస్టీ, శ్రీనగర్, రాజీవ్నగర్ ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం

❖ *డా. గరికపాటి నరసింహారావు.. ప్రవచనం*



**దశ, ఓయూ:** హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హబ్సిగూడ కాకతీయ నగర్ లోని మహంకాళి శ్రీరామ మందిరం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. హిందూ సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రవచనకర్త డా. గరికపాటి నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం రామాయణం మహాభారతంలోని నీతి వాక్యాలను భక్తులకు క్షుణ్ణంగా వివరించారు. హిందువులు ఐక్యమత్యంతో జీవించాలని, సంస్కృతి సంప్రదాయాలను, ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హిందువులు పెద్ద సంఖ్యలో హాజరై గరికపాటి ప్రసంగాన్ని ఆసక్తిగా ఆలకించారు.

# ఒక్క చిరునవ్వుతో సర్వ రోగాలు దూరం

**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఒక్క చిరునవ్వుతో సర్వ రోగాలు దూరం అవుతాయని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం గురూజీ చాడపాపిరెడ్డి తెలిపారు. ఆదివారం జాతీయ నవ్వుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం తో పాటు బ్రాహ్మణ కళ్యాణ మండపం లో ప్రపంచ నవ్వుల వేడుకలలో శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం , బ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్ర రావు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా యోగా గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ నవ్వు ద్వారా శ్రేయస్సు, ఆనందం స్నేహము పెంపొందుతుందని తెలిపారు. నవ్వు ఒత్తిడి తగ్గించి ఆరోగ్యాన్ని పెంచుతుందని తెలిపారు.



నవ్వుల వేడుకల ద్వార ఒత్తిడి, హార్మోన్లను తగ్గించడం,రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. నవ్వడం వలన శరీరంలో శారీరక మార్పులను ప్రేరేపిస్తుందనీ, అవయవాలను ఉత్తేజపరుస్తుందనీ, ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నవ్వు దివ్య ఔషధంలా చికిత్సలా పని చేస్తుందని జీవితములో ఎక్కువగా నవ్వడం వల్ల సగటున ఏడేళ్లు ఆయుస్సు పెరుగుతుందని తెలిపారు. దుష్ప్రభావాలను తగ్గించడంలో పాటు రక్త సరఫరా మెరుగు పరచడానికి, ఉత్సాహాన్ని పెంపొందించడానికి నవ్వు తోడ్పడుతుందని తెలిపారు.

మనిషి సంతోషానికి, ఆనందానికి సహజమైన వ్యక్తికరణ నవ్వు అని మన నుంచి వచ్చే నవ్వు ఎదుటివారిని ఆకర్షించడమే కాకుండా శత్రువుని సైతం కోపాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఈ సృష్టిలో పైసా ఖర్చు లేనిది ఉన్నది అంటే చిరునవ్వు మాత్రమేనని నవ్వుతూ పదిమందిని నవ్విస్తుంటే ఏ సమస్యలు రావని పెద్దలు చెప్పారని తెలిపారు.

మీరు నవ్వడం వల్ల మీ చుట్టూ ఉన్నవారికి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఇవ్వగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధకులు భాస్కరాచారి, వీ లింగయ్య, మల్లారెడ్డి, గోరెంట్ల శ్రీనివాస్ వేల్పుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, మమత, మంజుల, సరిత,జ్యోతి, కే రవికుమార్, సైదులు, బాణాల శ్రీనివాస్, వెంకన్న, మధు, మాధవి ధనలక్ష్మి, కవిత సంధ్య, రాజు, ఓ లింగయ్య, లక్ష్మి రవికుమార్, మురళీకృష్ణ, నాగరాజు, వెంకన్న, దివ్య, శ్రీదేవి,విజయ్ సంతోష్, విజయలక్ష్మి బాలకృష్ణ స్వర్ణలత, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదికలో నేడు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**దశ, అబ్దుల్లాపూర్ మెట్:** మండలంలోని రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన సదస్సు అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదికలో ఉదయం 9.30 గంటల నుండి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ రంగంలో ప్రస్తుతం అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలపై నిపుణులు వివరణ ఇవ్వనున్నారు. ముఖ్యంగా నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం ప్రాధాన్యత, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పంట రుణాల వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. అధిక దిగుబడులు సాధించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించే విధానాలపై వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు ఇవ్వనున్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక, నేల సారాన్ని కాపాడే పద్ధతులు, రసాయన ఎరువుల




వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, హాజరై విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.



## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ

**దశ సూర్యాపేట ప్రతినిధి :** నీట్ పరీక్షల సందర్భంగా సూర్యాపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా కళాశాలల నందు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ ఏజన్సీ నిభందనల ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు భద్రత కల్పించామని, పరీక్ష సామాగ్రి పత్రాల తరలింపులో అధికారులతో సమన్వయం చేసుకుని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు" తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రత్యేక ట్రాఫిక్ చర్యలు తీసుకున్నామని ప్రత్యేక సిబ్బందిని నియమించామని చెప్పారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, పరీక్ష నిర్వహణ అధికారులు ఉన్నారు.

# బీసీ ప్రజా ప్రతినిధులారా మౌనం వీడండి



❖ *అఖిలపక్ష బీసీ ప్రజా ప్రతినిధులకు బీసీ నేత ధనుంజయ నాయుడు బహిరంగ విజ్ఞప్తి*

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** అన్ని పార్టీల్లో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులు మౌనం వీడి బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ కొరకు ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. ఆదివారం నాడు ఆయన బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా కమిటీ సభ్యుడు బాదే నరసయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ లేకుండా ఇప్పటికే ఎనిమిది దశాబ్దాలు పూర్తి కావస్తున్నాయని పార్లమెంటు మరియు అసెంబ్లీ స్థానాలు పెంచే ముందు రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ వివిధ పార్టీలో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులు ఈ అంశంపై చర్చించడానికి ఆయా పార్టీల అగ్ర నాయకత్వానికి భయపడి మౌనంగా ఉండడాన్ని ఆయన ఆక్షేపించారు. రాజకీయ రిజర్వేషన్తో పాటు ఆర్థిక పరమైనఅంశాలలో కూడా జనాభా దామాషా ప్రాతిపదిక బడ్జెట్లో నిధులు కేటాయిస్తే స్వాతంత్ర ఫలాలు అందరికీ దక్కుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# అకాల వర్షంతో రైతన్న కళ్లలో కన్నీరు

❖ *ఏడాది కష్టం నీటిపాలు*

❖ *కొనుగోలు కేంద్రాల వద్ద విలపించిన అన్నదాతలు*

**దశ, తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు ముసురుకోవటంతో కాసేపట్లోనే ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వాన విరుచుకుపడింది. ఎండలతో అల్లాడిపోయిన ప్రజలకు ఆ వాన చల్లని ఉపశమనం ఇచ్చినా రైతన్న గుండెల్లో మాత్రం మెరుపుల్లా మోత మోగించింది. కొనుగోలు కేంద్రాల వద్ద రాశులుగా పోసిన మక్కలు ఆరబెట్టిన మొక్కజొన్నలు క్షణాల్లోనే వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. ఆకాశం వైపు ఆశగా చూసిన రైతు కళ్లలో ఇప్పుడు నీరే మిగిలింది. ఏడాది పొడవునా చెమట చుక్కలతో పెంచిన పంట కళ్లముందే తడుస్తుండటాన్ని చూసి రైతన్న గుండె బరువెక్కింది. వాన మొదలవగానే కొనుగోలు కేంద్రాల



వద్ద ఒక్కసారిగా పరుగులు మొదలయ్యాయి. ఎవరి చేతికి దొరికిన తార్పాలిన్ వాళ్లు కప్పారు. కొందరు బస్తాలను భుజాలపై మోసుకుంటూ సురక్షిత ప్రదేశాలకు పరుగులు తీశారు. మరికొందరు వర్షంలోనే నిలబడి తడుస్తున్న ధాన్యాన్ని చేతులతో కాపాడే ప్రయత్నం చేశారు. కానీ ప్రకృతి వేగం ముందు రైతు అశక్తుడిగా మారిపోయాడు.




# ఘనంగా చక్రస్నానం

❖ *శ్రీనివాస గోవిందా శ్రీవెంకటేశ గోవిందా*

❖ *గోవింద నామ స్మరణతో మారుమోగిన దేవాలయ ప్రాంగణం*

❖ *ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆదివారం మహా పూర్ణాహుతి నిర్వహించి వసంతోత్సవం, చక్రస్నానం నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తూడి దేవేందర్ రెడ్డి ఝాన్సీ లక్ష్మి దంపతులు డాక్టర్ చంద్రశేఖర్ ప్రశాంతి దంపతులు సాయంత్రం శ్రీ పుష్పయాగం ధ్వజావరోహణ కార్యక్రమం, ఏకాంత సేవలు ఘనంగా నిర్వహించారు. 12 రకాల ప్రసాదాలు స్వామివారికి నివేదించి భక్తులకు అందజేశారు. బ్రహ్మోత్సవ వైభవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు హరిచరణ్ ఆచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరెడ్డి, శ్రీ హరి ఆచార్యులు, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, కవిత, జ్యోతి, అరుణ, రజిత, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

03

జ్యాల
# దశ
నిజం.. నిర్భయంగా..

సోమవారం
04-05-2026

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాలేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట

WWW.DASHANEWS.COM



# ప్రజలకు సేవ చేసే అదృష్టం కార్పొరేటర్ గా మీకు లభించింది

- అనునిత్యం ప్రజల్లో ఉండి మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను గడప గడపకు తిరిగి ప్రచారం చేయాలి
- కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**దశ, ఖమ్మం:** ఈనెల 7న పదవి విరమణ చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు తన క్యాంప్ కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అయన మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మీరు కార్పొరేటర్లుగా గెలిచారని ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఎప్పుడు ప్రజల్లో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ పరిపక్వత లేని వాళ్ళే నన్ను వదిలి పోయారు.

రాజకీయ అనుభవం ఉన్నవాళ్లు నాతో ఉన్నారు.ఎవరు పోయిన ఇప్పుడు కార్పొరేషన్ పాలించే వాళ్ళకు నేను పెట్టిన బిక్షేనన్నారు. నాతో ఉన్న వాళ్ళకు ఈరోజే టికెట్లు ఏనౌన్స్ చేస్తున్న మీరు చేసిన సేవలు ఎప్పటికి మర్చిపోను. పార్టీ మారినోడి పరిస్థితి కన్నా ఉన్నవాళ్ల పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. ప్రవర్తన బట్టే ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తయారుగా ఉన్నారు. మరలా రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో సైతం కష్టపడి అత్యధిక స్థానాలు గెలవాలని పిలుపు నిచ్చారు.

సన్మానం చేసిన వారిలో కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,షేక్ మక్బుల్, దండా జ్యోతిరెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, శీలంశెట్టి రమ వీరభద్రం, తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ నాగేశ్వరరావు, బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్, పసుమర్తి రామ్మోహన్, బుర్రి వెంకట్ కుమార్, బుడిగం శ్రీనివాస్, ముక్కాల కమల, పల్లా రోజ్లీనా, పగడాల శ్రీవిద్య లకు సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ RJC కృష్ణ, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, నాయకులు అమరగాని వెంకన్న, మిర్చిశాఖా అధ్యక్షులు మెంతుల శ్రీశైలం,లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వరరావు, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, షకీనా,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కరకగూడెం, పినపాకల్లో ఈదురు గాలులు, రోడ్డుపై అడ్డంగా విరిగిపడ్డ చెట్లు


**దశ, కరకగూడెం:** కరకగూడెం, పినపాక మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షం మూలంగా రైతులు నట్టేట మునిగారు. ఆకస్మాత్తుగా కురిసిన వర్షం మూలంగా రైతుల రోడ్లపై ఆరబోసిన ధాన్యం కూడా వర్షపు నీటిలో తడిసిపోయాయి. వర్షంతో పాటు ఈదురుగాలు బలంగా వీయడంతో ఏడూళ్లబయ్యారం తాడ్వాయి ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడ్డ పడ్డాయి. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు కూడా గాలికి కిందపడిపోయాయి. అదేవిధంగా రెండు మండలాల్లో అనేకటోట్ల విద్యుత్ స్థంబాలు కూడా విరిగి పడ్డాయి. కరకగూడెం మండలం అనంతారం, పద్మాపురం, మోతె, కరకగూడెం, భట్టుపల్లి, పినపాక మండలంలో తోగ్గూడెం, గోపాలరావుపేట, పినపాక గ్రామాల్లో రైతులు అకాల వర్షం మూలంగా ధాన్యం తడిసిపోవడంతో పాటు, రోడ్డుపై వృక్షాలు విరిగిపడ్డాయి.

# భద్రాచలంలో హిందూ సమ్మేళనం సక్సెస్




**దశ, భద్రాచలం:** రాములవారి నిలయం అయిన భద్రాచలం ప్ట్టణంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం విజయవతం అయింది. హిందూ సమ్మేళనం కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా హిందూ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. సారపాక ఐటీసీ నుండి భద్రాచలం గ్రౌండ్ వరకు హిందూ సోదరులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో హిందూ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ హిందూ తత్వాన్ని ముందుకు తీసుకపోవాలని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కుంజా ధర్మా, భద్రాచలం నియోజకవర్గ నాయకులు కుంజా సంతోష్, హిందూ ధర్మ సంఘం కమిటీ నిర్వాహకులు, యూత్ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచ్ బచ్చల పాపారావు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**దశ, మణుగూరు:** మణుగూరు ప్రజాభవన్లో ఆళ్లపల్లి మండలం దొంగతోగు గ్రామపంచాయతీకి చెందిన టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ పచ్చల పాపారావు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొమరం రమేష్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో 43 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రత నమోదు



**దశ, మణుగూరు:** మణుగూరు సబ్ డివిజన్లో ఎండాకాలం నేపథ్యంలో 43 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రత నమోదవుతుంది. పిల్లలు, పెద్దలు బయటకు వెళ్ళవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేస్తున్నారు. చంటి పిల్లలను ఆడుకోవడానికి బయటకు పంపించవద్దని వైధ్యాధికారులు తెలియజేస్తున్నారు. ఆటలాడి ఎండకు అలిసి వడదెబ్బ కొట్టి మృత్యువాత పడుతున్న సందర్భాలు ఉన్నాయని అందరూ జాగ్రత్తగా ఉండాలని రెవిన్యూ అధికారులు, వైధ్యాధికారులు తగు సూచనలు చేస్తున్నారు.

# బీటీపీఎస్ యాజమాన్యం బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలి

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి



**దశ, మణుగూరు:** యాజమాన్యం బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి బీటీపీఎస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఒకపక్క పొల్యూషన్ తోటే ప్రజలు ఇబ్బంది పడుతుంటే, గాలి వీచినప్పుడల్లా బూడిద చెరువులోని బూడిద మొత్తం గ్రామాలను నింపుతుందన్నారు. ఇట్టి విషయాన్ని గతంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పుడు వాటర్ స్ప్రే చేసి బూడిద లేవకుండా గ్రామాలకు ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. ఆదివారం వీచిన గాలులకు బూడిద మొత్తం గ్రామాలను కమ్మేసింది అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దీనిపై దృష్టి పెట్టి బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజా ఆందోళన తప్పదన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**దశ, బూర్గంపాడ్:** బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయితీ మరియు ముసలిమడుగు గ్రామపంచాయితీ పరిధిలోని ముసలిమడుగు గ్రామం, సందేళ్ల రామాపురం, చెరువు సింగారం గ్రామాల్లో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు మరియు గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం శ్రీకారం చుట్టారు. గ్రామాల అభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ రహదారి పనులు పూర్తయిన అనంతరం గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తూ ముందుకు సాగుతోందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పసనూరి సోమయ్య ట్రస్ట్ సేవలు మరవలేనివి



- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**దశ, కరకగూడెం:** కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో ఆంధ్రప్రభ GM పసునూరి భాస్కర్ గారి తండ్రి కీ||శే శ్రీ పసునూరి సోమయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మెడికల్ క్యాంతు ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ను చేయ BRS పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్య అతిధిగా హజరై క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసనూరి సోమయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం సంతోషమన్నారు. పసనూరి సోమయ్య కుమారులైన పసనూరి భాస్కర్, రమేష్, శ్రీనివాస్, ఉప్పలయ్యలు అందరూ పుట్టి పెరిగిన గ్రామాన్ని గుర్తు పెట్టుకొని గ్రామంలో రామాలయం నిర్మించడం, హెల్త్ క్యాంపులు నిర్వహించడం గర్వించగ్గ విషయమన్నారు. వారి సేవలు ఏజెన్సీ ప్రాంతానికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పసనూరి సోమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పసనూరి ఉష, డైరెక్టర్లు పసనూరి భాస్కర్, రమేష్, శ్రీనివాస్, ఉప్పలయ్యలు, వైద్యుల నందకిషోర్, శ్రీనివాస్, తిరపతిరావు, సతీష్, మధుసూదన్రావు, BRS పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, భిక్షపతి, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


# భద్రాచలం డిఎస్పీగా అరుణ్ కుమార్



**దశ, భద్రాచలం -:** భద్రాచలం డిఎస్పీగా అరుణ్ కుమార్ ను నియమిస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం ఆరుణ్కుమార్ పదవీ భాధ్యతలు స్వీకరించారు. సాధారణంగా జరిగిన బదిలీల్లో భాగంగా ఎస్ఐబిలో డిఎస్పీగా ఉన్న అరుణ్ కుమార్ ను భద్రాచలం డిఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. గతంలో భద్రచలం ఏజెన్సీలో పనిచేసిన అనుభవంతో పాటు కరకగూడెం, మణుగూరు ప్రాంతాల్లో ఎక్కువ కాలం ఎస్ఐగా, సీఐగా విధుల నిర్వర్తించడంతో ఏజెన్సీపై పూర్తి పట్టుఉన్న అధికారి అయిన అరుణ్కుమార్ను భద్రాచలం డీఎస్పీగా బదిలీ చేయడం గమనార్హం. ఆదివారం భాధ్యతలు చేపట్టిన ఎం.అరుణ్కుమార్ మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీలో అసాంఘీక కార్యకలాపాలు అదుపులోకి తెస్తామని తెలిపారు. భద్రాచలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రైతుల రక్తం తాగుతున్న రాబందుల రాజ్యం

- చేతకాకపోతే గద్దె దిగండి!
- ధాన్యాన్ని కొనుగోలు చెయ్యకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం
- అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు



**దశ, అశ్వారావుపేట:** ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి కాదని దళారుల తొత్తు చేతకాని దద్దమ్మ పాలనలో రైతులు నడిరోడ్డుపై అల్లాడుతున్నారని వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనకపోతే ఆందోళన చేస్తామని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నిప్పులు చెరిగారు. చంద్రుగొండ మండలం దామరచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పేరుకుపోయిన ధాన్యపు రాశులను చూసి ఆయన ఆదివారం ఆగ్రహించారు.

అక్కడి రైతుల గోడు విన్న మెచ్చా నాగేశ్వరరావు, కాంగ్రెస్ సర్కార్పై తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మాయ మాటలకు బలైపోయి రైతులు నేడు కన్నీరు పెడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ గారి హయాంలో ధాన్యం గింజ కూడా బయట పడకుండా కొనుగోలు చేసిన రోజులను గుర్తుచేసుకోండి. నేడు రైతుల కష్టం రాబందుల పాలవుతుంటే ఈ ప్రభుత్వానికి కళ్ళు కనబడటం లేదా? అధికారులకు చెవులు పనిచేయడం లేదా? అని ఘాటుగా ప్రశ్నించారు. రైతుబంధును ఎగ్గొట్టి, రైతుబీమాను పాతాళానికి తొక్కి, ఇప్పుడు పండించిన పంటను కూడా కొనకుండా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని మండిపడ్డారు. ఇంత అసమర్థ పాలన అవసరమా? రైతులకు న్యాయం చేయడం చేతకాకపోతే తక్షణమే రాజీనామా చేసి తప్పుకోండి. మళ్ళీ కేసీఆర్ గారికి అధికారం అప్పగిస్తే నెల రోజుల్లోనే ఈ గందరగోళాన్ని చక్కదిద్ది రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తారుఅని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ZPTC వెంకట రెడ్డి, మండల BRS పార్టీ మాజీ అధ్యక్షులు దారా బాబు,సర్పంచ్లు ఇర్ప స్రవంతి, కొండెం కృష్ణ వేణి,ప్రవీణ్ ప్రకాశ్, ఉప సర్పంచ్ బాలు నాయక్, శ్రవణ్, మాజీ సర్పంచ్లు భూపతి రమేష్,అంజన్ రావు,మెడ మోహన్ రావు, నల్లమోతు వెంకట నారాయణ, సురా వెంకటేశ్వర్లు,వెంకట రత్నం,బీరకాయల వెంకటేశ్వరావు, దానికా మల్లేష్, ప్రసాద్, నరసింహ రావు, క్ష్మణ్ రావు, భూపతి శ్రీను తదితరులు ఉన్నారు.